# విజయవాడ నగర పోలీసు కమీషనర్ కార్యాలయం

పత్రిక ప్రకటన

తేదీ 24-06-2017

## కక్షతో హత్యకు పాల్పడిన ఆరుగురు నిందితుల అరెస్ట్

నేరానికి ఉపయోగించిన ఆయుధాలు, సెల్ ఫోను,ఆటో స్వాధీనం

విజయవాడ కంకిపాడు మండలం, పునాదిపాడుగ్రామం, చైతన్య కాలేజి ఎదురుగా గల డొంక రోడ్డులో ది. 21.06.2017 సుమారు రాత్రి 08.30 గంటల సమయంలో షేక్ రఫీ (26 సం॥) హత్య కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని, ఈ కేసును చేదించేందుకు విజయవాడ పోలీసు కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ IPS గారి ఆదేశాల మేరకు DCP-I శ్రీ క్రాంతి రాణా IPS గారి పర్యవేక్షణలో ఈస్ట్ డివిజన్ ఏసిపి శ్రీ విజయ భాస్కర్ గారి నేతృత్వంలో ఈస్ట్ డివిజన్ పోలీసు వారు నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి హంతకులను పటుకునేందుకు దర్యాప్తు వేగవంతం చేయడం జరిగింది. గంటల వ్యవధిలోనే ఈ కేసును వివిధ కోణాలలో క్షుణ్ణంగాపరిశీలించి హత్యకు పాల్పడిన 1) గాజుల గోపినాధ్ (27 సం॥), 2) పాల చంటి (30 సం॥), 3) గాజుల లక్ష్మి (55 సం॥), 4) గాజుల మల్లిక (28 సం॥), 5) పాల రాణి (32 సం॥), 6) గాజుల కృష్ణ వేణి (27 సం॥) లను ది. 24.06.2017 న కంకిపాడు పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ శ్రీధర్ కుమార్ మరియు ఎస్ఐ హనీఫ్ గారికి రాబడిన పక్కా సమాచారం మేరకు వారి సిబ్బందితో ముద్దాయిల్ని పెనమలూరులో గల వారి ఇంటి వద్ద అరెస్టు చేసి నేరానికి ఉపయోగించిన 3 కత్తులు, పచ్చడి బండ, ఒక సెల్ ఫోను, ఒక ఆటో స్వాదినం చేసుకోవడం జరిగింది.

వివరాలలోకి వెళ్ళితే మంగళగిరికి చెందిన షేక్ రఫీ (మృతుడు) facebookలో పరిచయం అయిన అమ్మాయిని కలిసేందుకు షేక్ జబ్బార్ @ మున్నా (17 సం॥) ని తోడుగా తీసుకుని మంగళగిరి నుండి విజయవాడ, కంకిపాడు మండలం, పునాదిపాడు గ్రామం, చైతన్య కాలేజి ఎదురుగా గల డొంక రోడ్డు వద్దకు ఏపి07ఏజె1675 నంబరు గల పల్సర్ బండి పై ది 21.06.2017 వ తేదీ రాత్రి 08.30 గంటలకు రాగా గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో దాడి చెయ్యగా రఫీ మృతి చెందగా జబ్బార్ గాయపడ్డాడు. అంతట కంకిపాడు పోలీసు వారికి ఫిర్యాదు చేయగా, కంకిపాడు పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలుపెట్టారు.

ఈ నేపధ్యంలో ఈస్ట్ డివిజన పోలీసులు నాలుగు బృందాలుగా ఏర్పడి వివిధ కోణాలలో క్షుణ్ణంగా దర్యాప్తు చెయ్యగా ఈ నిజాలు బయటపడ్డాయి. పాల బ్రహ్మయ్యకి అతని అన్న కొడుకు పాల చంటి (ఏ-2) మరియు అన్న కూతురు గాజుల లక్ష్మి కొడుకు కనకా రావుకి కలహాలు కలవు. సదరు బ్రహ్మయ్య చంటి, కనకా రావును బెంగళూరు పిలిపించి కొట్టినాడు అది మనసులో పెట్టుకుని బ్రహ్మయ్య కుటుంబం తెనాలిలో జరిగిన ఫంక్షన్ కి రాగా వాళ్ళని కనకా రావు మరియు చంటి కొట్టారు. దానికి బ్రహ్మయ్య కనకా రావు వర్గం మీద కక్ష పెంచుకున్నాడు. బ్రహ్మయ్య కూతురు తులసిని మంగళగిరికి చెందిన షేక్ నాగూర్ (రఫీ అన్న) పెళ్లి చేసుకున్నాడు. నాగూర్ సహాయంతో బ్రహ్మయ్య ది 02.05.2017 వ తేదీన గుంటూరు జిల్లా మంగళగిరి గ్రామ హైవేపై గల టోల్ గేటు వద్ద హత్య చేయించినాడు. మంగళగిరి పోలీసు వారి కేసు నమోదు చేసి నాగూర్ తో పాటు ఐదుగురిని అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం పాల బ్రహ్మయ్య తన అల్లుడు షేక్ నాగూర్ తమ్ముడు అయిన షేక్ రఫీ సహాయంతో కనకా రావు కుటుంబ సభ్యులని కుడా చంపుతానని బెదిరించగా, రఫీపై ఈ కేసులో ముద్దాయిలు అయిన కనకా రావు తల్లి గాజుల లక్ష్మి, అక్క పాల రాణి, తమ్ముడు గాజుల గోపినాద్, భార్య మల్లిక, గోపినాద్ భార్య కృష్ణవేణి మరియు మేనమామ పాల చంటి అందరు కక్ష పెట్టుకుని ఒక పధకం ప్రకారం అనుమానం రాకుండా FACEBOOK అక్కౌంట్ ద్వారా షేక్ రఫీ కి ఫ్రెండ్ రిక్వెస్ట్ పెట్టి చాటింగ్ చేసి ఆడవారితో మాట్లాడించి ది 21.06.2017వ తేదీ రాత్రి 08.00 గంటలకు పునాదిపాడు గ్రామం, చైతన్య కాలేజి ఎదురుగా గల డొంక రోడ్డులో కలుసుకోవాల్సిందిగా కోరగా మృతుడు రఫీ తనతో పాటు షేక్ జబ్బార్ @ మున్నా (17 సం॥) తో కలిసి ఏపి07ఏజె1675 నుంబరు గల పల్సర్ బండి పై రాగా పధకం ప్రకారం 1) గాజుల గోపినాద్, 2) పాల చంటి, 3) గాజుల లక్ష్మి, 4) గాజుల మల్లిక, 5) పాల రాణి, 6) గాజుల కృష్ణ వేణి అతి కిరాతకంగా కత్తులతో దాడి చేసి షేక్ రఫీ ని చంపగా తోడుగా వచ్చిన షేక్ జబ్బార్ కి గాయాలు తగిలాయి. హత్య తరవాత నిందితులు అనుమానం రాకుండా అక్కడ నుండి ఉడాయించారు.

ఈ కేసుని శ్రీ క్రాంతి రాణా IPS, DCP-I గారి పర్యవేక్షణలో ఈస్ట్ డివిజన్ ఏసిపి శ్రీ విజయ భాస్కర్ గారి నేతృత్వంలో శ్రీ శ్రీధర్ కుమార్, కంకిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్, శ్రీ హనీఫ, ఎస్ఐ, కంకిపాడు, శ్రీ సుబ్రమణ్యం, ఎస్ఐ, ఉంగుటూరు, శ్రీ ప్రసాద్, ఎస్ఐ, తోట్లవల్లూరు మరియు శ్రీ రమేష్, ఎస్ఐ, పమిడిముక్కల వారు నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి హంతకులను పటుకునేందుకు దర్యాప్తు వేగవంతం చేయడం జరిగింది. చాకచక్యంగా గంటల వ్యవధిలోనే హత్యకు పాల్పడిన నిందితులయిన 1) గాజుల గోపినాద్ (27 సం॥), 2) పాల చంటి (30 సం॥), 3) గాజుల లక్ష్మి (55 సం॥), 4) గాజుల మల్లిక (28 సం॥), 5) పాల రాణి (32 సం॥), 6) గాజుల కృష్ణ వేణి (27 సం॥) లను ది. 24.06.2017 న పక్కా సమాచారం మేరకు కంకిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ శ్రీధర్ కుమార్ మరియు ఎస్ఐ హనీఫ్ గారు వారి సిబ్బందితో ముద్దాయిల్ని పెనమలూరులో గల వారి ఇంటి వద్ద అరెస్టు చేసి నేరానికి ఉపయోగించిన 3 కత్తులు, పచ్చడి బండ, ఒక సెల్ ఫోను, ఒక ఆటో స్వాదినం చేసుకోవడం జరిగింది.

ఈ కేసులో చాకచక్యంగా అతి తక్కువ సమయంలో నిందితులని అరెస్టు చేసి, విధి నిర్వహణలో సమర్థవంతంగా వ్యవహరించిన అన్ని బృందాలను పోలీసు కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ ఐ.పి.ఎస గారు అభినందించడం జరిగింది